విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



రైతు సంక్షేమమే లక్ష్యంగా సూక్ష్మ సేద్యాన్ని ప్రోత్సాహం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా జిల్లాలో సూక్ష్మ సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ చక్రధర్ బాబు, ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ పిడి శ్రీనివాసులు తో కలసి బుచ్చిరెడ్డిపాలెం మండలం, పెనుబల్లి గ్రామంలో సూక్ష్మ సేద్య విధానంలో సాగుచేస్తున్న పత్తి పొలాన్ని సందర్శించారు. పత్తి సాగు చేస్తున్న రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడు తూ, జిల్లాలో ఎపిఎంఐపి ద్వారా 3 వేల హెక్టార్లలో సూక్ష్మ సేద్య విధానంలో సాగుచేస్తున్నారన్నారు. సూక్ష్మ సేద్య విధానంలో సాగుచేయడానికి రైతులు ముందుకు వస్తే ఈ ప్రాజెక్టు ద్వారా 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ సేద్య విధానం ద్వారా సాగునీటి కొరతను అధిగమించడంతో పాటు ఎరువులను సమ పద్ధతిలో అన్నీ మొక్కలకు అందించే అవకాశముందని, తక్కువ వ్యయంతో అధిక దిగుబడి సాధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సూక్ష్మ సేద్య పథకం అధికారుల ద్వారా సూక్ష్మ సేద్య విధానం పై గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుచున్నదని, రైతులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సంధర్భంగా కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, తహశీల్దార్ పద్మజ పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

విద్యార్థి, యువజన లోకానికి ఏఐఎస్ఎఫ్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో - నెల్లూరు: భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థి, యువజన లోకానికి ఏఐఎస్ఎఫ్ నాయకులఋ పిలుపునిచ్చారు. భగత్ సింగ్,రాజ్ గుర్,సుఖ్ దేవ్ 92వ వర్ధంతి సందర్భంగా కోవూరు పట్టణంలోని టిఎన్‌సి పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి చిరస్థాయిగా నిలిచిన భారతరత్నాలు సర్దార్ భగత్ సింగ్, రాజు గురు ,సుఖ్ దేవ్ ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి స్వాతంత్ర సముద్రంలో భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులని, దేశవ్యాప్తంగా భగత్ సింగ్ వర్ధంతి అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భగత్ సింగ్ బిఇఎన్‌జిఎ యాక్ట్‌ను వెంటనే అమలు చెయ్యాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు లు కే.పవన్ కిషోర్, నాయకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో క్యాండిల్స్ ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 92వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అజాద్ సెంటర్లో క్యాండిల్స్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులసయ్యద్ సిరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ1928 లో బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులను, కార్మిక ఉద్యమాలను అణచి వేయడానికి, ప్రజా భద్రత బిల్లు పారిశ్రామిక సంబంధాల బిల్లును తీసుకువచ్చింది ఇవి రెండూ విప్లవ కార్మిక ఉద్య మాలను నిషేధించేవే వీటికి వ్యతిరేకంగా ఏప్రిల్ 8న పార్ల మెంట్లో బాంబు వేసి సంచలనం సృష్టించాలని, ఈ నిరంకుశ బిల్లులను వ్యతిరేకంగా చైతన్యం తీసుకురావాలని భగత్ సింగ్ బృందం భావించింది. ఓటు కేశవ దత్తుతో కలిసి భగత్ సింగ్ ఈ బాంబులు వేశారు తప్పించుకోకుండా అక్కడే నిలబడి నినాదా లు ఇచ్చారన్నారు. భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖదేవులను బ్రిటిష్ ముష్కరులు ఉరి తీసిన మార్చి 23 లౌకిక ప్రజాస్వామ్య దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ గారి వీలునామాను విద్యార్థులకు పాఠ్యాంశాలుగా నిర్మించాలని కోరారు. నిలబడి దిక్కులు ఇచ్చిన నినాదాలు ఇంకా సజీవంగానే ఉన్నాయంటే వారి ఆశయాలు లక్ష్యాలు ఇంకా ముందు సాగించవలసిన కర్తవ్యాలను గాని మిగిలి ఉన్నా యని గుర్తించాలని వాటి సాధనకు నేటి యువతరం ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ అధ్యక్షులు అజీజ్ అహ్మద్, గోపాల్, గౌస్ బాషా, సర్దార్, లతీఫ్, బాదుల్లా,ఖాజా, సుల్తాన్, కరీముల్లా, మధు, మునాఫ్, జలీల్ పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కందుకూరు: గుడ్లూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన ఉన్నం సాయికిరణ్ అనారోగ్యంతో బాధపడు తున్నారని తెలుసుకొని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి 9 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పంచవర్తి అనురాధ గెలుపు పై హర్షం

విశాలాంధ్ర-కందుకూరు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పంచమర్తి అనురాధ అపూర్వ విజయం సాధించిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెస్సార్ లో క్యాంపస్ ప్లేస్ మెంట్స్

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ లో గురువారం ఈవోఎస్ గ్లోబ్ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేస్ మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి గురువారం తెలిపారు. బ్యాంకింగ్ సెక్టార్ కు సంబంధించి ఎంపికలు నిర్వహిస్తారని తెలిపారు. వాయిస్ ప్రాసెస్ - బిపివో కు సంబంధించి తెలుగు, తమిళం, మలయాళం, ఇంగ్లీష్, కన్నడ, హిందీ, మరాఠి, బెంగాలీ బాషలలో ఏదైనా ఒక దానిలో పరిజ్ఞానం ఉండాలన్నారు. 2019 నుండి 2022 వరకు ఏదైనా డిగ్రీ పాస్ అయిన వారు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు, ఏ కాలేజీ వారు అయినా అర్హులని తెలిపారు. చెన్నై లో జాబ్ చేయవలసి ఉంటుందని, నెలకు రూ.17,000 జీతం ఉంటుందన్నారు. నిరుద్యోగ యువత తమ రెజ్యూమ్ ను కంపెనీ మెయిల్ ఐడి కి పంపించాలని, దానిలో మీరు పాల్గొనే ప్రదేశం, తేదీ తెలియజేయలన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు కాలేజీ కి సంబంధించిన 789367 91 41, 9000660259, 7995042958, 6305933265 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

యువతరం భగత్ సింగ్ ఆశయాలకై కదిలి రావాలి

అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య

విశాలాంధ్ర-కందుకూరు: ప్రస్తుత పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న పాలనను ఎదుర్కోవాలంటే యువతరం భగత్ సింగ్ ఆశయాలను ఆచరణలో పెట్టేలా యువతరం ముందుకు సాగాలని అఖిల భారత కిసాన్ సభ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య పిలుపునిచ్చారు. సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక సిపిఐ కార్యాలయంలో అఖిల భారత యువజన సమాఖ్య కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య మాట్లాడుతూ దేశాలను గడగడలాడించే శక్తి యువతరానికి ఉందని, అటువంటి యువతను నాటి రాజకీయ నాయకులు పక్కదారి పట్టించి వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన అన్నారు. నాటి స్వాతంత్ర్యోద్య మంలో స్వాతంత్రం కోసం బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగి అతి చిన్న వయసులోనే ఉరికంభం ఎక్కి యువతరానికి మార్గదర్శకంగా నిలిచాడన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సైతం పక్కదారి పట్టించి తమ హక్కులను నేటి ప్రభుత్వాలు పోలీసుల జులుంతో అనగ తొక్కాలని చూస్తున్నారని ఎంత తొక్కితే అంతే వేగంగా యువతరం పైకి లెగుస్తుందని అన్నారు. యువతరం నడుం బిగించి కదలాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. రాబోయే ఎన్నికలలో యువతరం తమ సత్తా చాటుతుందని పాలకులు గమనించి వారికి ఉపాధిని కల్పిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై ఆనందమోహన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం.బ్రాహ్మణి, ఏఐవైఎఫ్ నాయకులు డి. వెంకట్రావు, ఏ.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు మురళి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు హుస్సేన్, స్వర్ణకారుల సంఘం నాయకులు బొల్లోజులు బ్రహ్మచారి, పెయింట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రవి, నాయకులు కోటేశ్వరరావు, సుభాను, ఉప్పుటూరు మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు నివాళి

విశాలాంధ్ర - కావలి : స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 92వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి పిడిఎస్యు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు టి .లెనిన్ మాట్లాడుతూ చిన్న వయసులోనే వలస పాలనకు వ్యతిరేకంగా మాతృదేశ బానిస సంకెళ్లను తెంచటానికి తమ ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడారని అన్నారు. దేశ విముక్తి కోసం ఉరి కొయ్యలను సైతం ముద్దాడిన దీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని అన్నారు. బ్రిటీష్ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పార్లమెంటులోనే బాంబులు వేసి తమ నిరసనను తెలియజేసి అందుకు గల కారణాలను కరపత్రం ద్వారా పంచిన దేశభక్తులని అన్నారు. నేటి పాలకులు గత వలస పాలనను గుర్తుకు తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, ఆకలి, పేదరికం పెరిగి దేశ జిడిపి మందగించిందని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులు భగత్ సింగ్ దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకొని దోపిడీ పాలకులపై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రాము, శ్రీకాంత్, సూర్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేలా అవగాహన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రధాన మం త్రి పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల వినియోగాన్ని పెంచేలా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్ర మాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారు లకు సూచించారు. గురువారం సాయం త్రం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో పోషణ పక్వాడ అవగాహన కార్యక్రమాలపై కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 0-6 సంవత్సరాల వయసుగల చిన్నారులకు చిరుధాన్యాలను ఇప్పటినుంచే అలవాటు చేసేలా, గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా వినియోగించేలా అన్ని అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలల్లో చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలని సూచిం చారు. ఏప్రిల్ మూడో తేదీ వరకు నిర్వహించే పోషణ పక్వాడ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పొదుపు మహిళలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ, వ్యవసాయ, పంచాయతీ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరికి చిరుధాన్యాల ప్రయోజనాలు తెలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్, డి ఆర్ డి ఏ పీడీలు సౌజన్య, సాంబశివారెడ్డి, జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సిడిపిఓ అనురాధ, ఎన్జీవో కవితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలు ప్రోత్సహించి రైతుల ఆదాయంకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ఉద్యాన పంటలను మరింతగా ప్రోత్సహించి రైతులకు సుస్థిరమైన ఆదాయం అందేలా రైతు ఉత్పత్తి దారుల సంఘాలను(ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్) అమలు చేస్తున్నట్లు కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం కోవూరు మండలం, లేగుంటపాడులో గల ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తిదారుల సంఘం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్చక్రధర్ బాబు, జిల్లా వ్యవ సాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి తో కలసి సందర్శిం చారు. ఈ సందర్భంగా ప్రగతి యువ కేంద్రం రైతు ఉత్పత్తి దారుల సంఘంలో అమలు జరుగుచున్న కార్యకలాపాలను, వ్యవసాయ ఉత్పత్తులు, మార్కెటింగ్ సదు పాయాలు తదితర విషయాల గురించి కలెక్టర్ చక్రధర్ బాబు సంఘం సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంత రం బుచ్చిరెడ్డిపాలెం మండలం, రెడ్డిపాలెంలో నూతనం గా నిర్మించిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సంద ర్శిం చారు. ఈ సందర్భంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన కోల్డ్ స్టోరేజ్ రూమును పరిశీలించి, సంఘ సభ్యులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సంఘం సభ్యులతో మాట్లాడుతూ అన్నదాతల ఆదాయం రెట్టింపు చేయడానికి, వారికి ఆర్థిక మద్దుతు అందించేందుకు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ స్కీమ్‌ను తీసుకు వచ్చారని రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలను, దాని అను బంధ రంగాలను మరింత గా ప్రోత్సహించే విధంగా కన్వర్జెన్సీ మోడ్ లో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ను ఏర్పాటు చేసి రైతులకు సుస్థిరమైన ఆదా యం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటినుండో ఏర్పాటైన లేగుంట పాడు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కు ఎంతో ప్రజాద రణ ఉందన్నారు. ఈ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు తయారవుతోందని దీనిద్వారా 1500 మంది రైతులు లాభపడుతు న్నారన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులను, వారు తయారు చేసిన ప్రొడక్ట్స్ కు వాల్యూ అడిషన్ చేస్తూ లాభసాటి మార్గంలో సహకార పద్ధతిలో ప్రోత్సహించే విధంగా ఎఫ్.పి.ఓ లను నిర్వహిస్తు న్నామన్నారు. అన్నదాతల ఆదాయం రెట్టింపు చేయడానికి, వారికి ఆర్థిక మద్దుతు అందించేందుకు ఫార్మర్ ప్రొడ్యూ సర్ ఆర్గనైజేషన్ స్కీమ్‌ను తీసుకొచ్చా మన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలని కలెక్టర్ తెలిపారు. ఈ ఎఫ్.పి.ఓ లో మంచి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులు తయారు కావ దం వలన జిల్లా కు మంచి పేరుతో పాటు రైతులకు సుస్థిరమైన ఆదాయం లభిస్తున్న ట్లు కలెక్టర్ తెలిపారు.

ఎంఎల్‌సి పర్వతరెడ్డిని కలసిన ఆరీఫా

విశాలాంధ్ర-రాపూరు: తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ వైసిపి ఎంఎల్ సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని రాపూరు స్థానికు రాలు ఎస్టీ, ఎస్సీ,బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షురాలు,రాపూరు మేజర్ పంచాయతీ 7వ వార్డు సభ్యురాలు, రాపూరు సచివాలయం కన్వీనర్ సయ్య ద్ అరీఫా మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో పూలమాల వేసి, పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు: చిరుధాన్యాలను తినడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితాంబ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు, కిషోర్ బాలికలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్య ఉండదు అన్నారు. అలాగే చిరుధాన్యాలు పోషక విలువలు అధికంగా ఉంటాయని వాటిని తీసుకున్న వారంతా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఆమె తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరికి అందుబాటులో చిరుధాన్యాలు ఉంటాయని, అలాగే ఆకుకూరలు కాయకూరలు తీసుకోవడం వల్ల కూడా ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి, అంగన్వాడి వర్కర్లు లక్ష్మి, కరీమున్నీసా, భాగ్యలక్ష్మి, మునిరత్న పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-ముత్తుకూరు: స్వాతంత్ర పోరాటయోధుడు భగత్ సింగ్ వర్ధంతి స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి ప్రధానో పాధ్యాయుడు చెంచురామయ్య పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రం రావడానికి అనేకమంది దేశభక్తులు, నాయకులు వారి పద్ధతులలో పోరాటం చేశారన్నారు. బ్రిటిష్ దొరలను భారతదేశం నుండి తరిమికొట్టేందుకే భగత్ సింగ్ తనదైన శైలిలో పోరాటం చేయడం జరిగిందన్నారు. చిన్న వయసులోనే బ్రిటిష్ వారి చేతిలో స్వాతంత్రం కోసం పోరాడుతూ ఉరి తీయబడిన వ్యక్తి భగత్ సింగ్ అని ఆయన నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాటిపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు నాగ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తకడపాలెంలో పోషన్ పక్వాడ్

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం జువ్వల దిన్నె గ్రామ పంచాయతీ కొత్త కడపాలెంలో గురువారం ఐసిడి ఎస్ పర్యవేక్షణ అధికారి కావాటి కోటేశ్వరి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హాజరైన గర్భవ తులు బాలింతలు పసిపిల్లల తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్ర మంలో ఎం ఎల్ హెచ్ పి సీత , మహిళా సంరక్షణ కార్యదర్శి ప్రవంతి, అంగన్వాడీ కార్యకర్తలు బాలభారతి, వరలక్ష్మి ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు దెబ్బకు షాక్‌లో వైసీపీ అధిష్టానం: టిడిపి

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్ర రాజకీ యాలను ఎమ్మెల్సీ ఎన్ని కలు మళ్లీ ఓ కుదుపు కుదిపే శాయి. వైసీపీలో అంతా సవ్యం గా లేదని, లోలోపల ఏదో జరుగు తోందన్న అనుమానాలు బల పడ్డా యి. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీపంచుమ ర్తి అనూరాధ గెలుపొందారు.ఇది ఒకరకంగా వైసీపీ కి బిగ్ షాక్. ఏడు స్థానాల్లో గెలుపు త మదే అన్న ధీమాతో అధికారం లో ఉన్న వైసీపీ భావించింది. ఏ డు స్థానాల్లో తన అభ్యర్థులను బరిలోకి దించింది. టీడీపీ మా త్రం ఒక్క అభ్యర్థినే బరిలో నిలిపింది. గురువారం ఉదయం ఓటింగ్ అనంతరం, సాయం త్రం వచ్చిన ఫలితాల్లో అనూహ్యం గా టీడీపీ ఎమ్మె ల్సీ అభ్యర్థి పంచుమర్తి అనూరాధ విజయంసాధించడం,వైసీపీకి ఝలక్ ఇచ్చినట్లయింది. ఎమ్మెల్యే కోటాలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్ని కల్లో ఆమె 23 ఓ ట్లు సాధించా రు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజక వర్గ టిడిపి ఇంచార్జీ కురుగొండ్ల రామకృ ష్ణ ఆదేశా లతో,తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారి టీ ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులుషేక్ ముక్తార్ ఆధ్వర్యంలో రాపూరు బాణాసంచాలు పేల్చి స్వీట్లు తినిపించి సంబరాలు చేశారు. ఈ సంబరాలలో పట్టణ ఉపాధ్యక్షులు గజరా వేణు గోపాల్, సంకల పాపయ్య, అహమ్మద్,గౌస్ బాయ్, మహబూబ్ బాషా, బాలయ్య, మహేష్,చింతగుం రాజా,శ్రీపురం రాజ,గౌస్ మోహద్దిన్, రసూల్ అహ మ్మద్ లతీఫ్, సికిందర్, నాయకులు, కార్యకర్తలు పా ల్గొన్నారు.

టెన్తు విద్యార్థులకు పౌష్టిక ఆహారం వితరణ

విశాలాంధ్ర - జలదంకి: మార్చి 23వ తేదీ గురువారం సాయంత్రం శ్రీ సీతారామ వాసవీక్లబ్ చామదల వారి ఆధ్వర్యంలో హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పౌష్టిక ఆహారం వితరణ చేశారు. ఈ కార్యక్రమంకు జోన్ చైర్మన్ బచ్చు చెంచు సుబ్రహ్మణ్యం ఫ్రెండ్లీ విజిట్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. .ఈ కార్యక్రమంలో సీతారామ వాసవి క్లబ్ ..చామదల ప్రెసిడెంట్ సుహాసిని , సెక్రటరీ కళ్యాణి , కోశాధికారి మాధవీలత , రీజియన్ జోన్ చైర్మన్ సాయిరామ్ , హెడ్ మాస్టర్ రఫి, ఉపాధ్యాయులు ఫ్రాంక్లిన్, సుబ్రహ్మణ్యం, రమాజ్యోతి పాల్గొన్నారు.

విప్లవ వీరుడు భగత్ సింగ్

విశాలాంధ్ర - కావలి : స్వాతంత్ర్య సమరయోధుడు, ఉద్యమ కెరటం సర్దార్ భగత్ సింగ్ 92వ జయంతి సందర్భంగా ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఆరుమూరు సుబ్రమణ్యం ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణంలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దర్గా బాబు మాట్లాడుతూ ఒక మనిషి మరొకరిని దోచుకోవడానికి అవకాశం లేని ఆర్థిక వ్యవస్థను స్థాపించటం కోరకు విప్లవాన్ని కొనసాగించాలని, బ్రిటిష్ వలసవాదుల దోపిడి పరిపాలనను పారదోలి భారత దేశానికి విముక్తి కల్పించడం కోసం జరిగిన స్వాతంత్ర్య జాతీయ ఉద్యమంలో అనేక మంది బలిదానాలు చేశారన్నారు. డిల్లీ అసెంబ్లీ లో పొగ బాంబు వేసి ఎర కరపత్రాలు ఎగచల్లుతూ ఉపన్యాసాలతో ప్రజలను చైతన్య పరిచాడన్నారు. జలియన్ వాలాబాగ్ ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని ముచ్చమటలు పట్టించిన భగత్, స్వాతంత్ర్య సమరయోధుడు లాలాలజిపతి రాయ్ హత్య నేపధ్యంలో పోలీసు అధికారిని కాల్చిచంపినందుకు బ్రిటిష్ ప్రభుత్వం 23 ఏళ్ళ వయస్సులో ఉరివేసినదన్నారు. భగత్ సింగ్ జీవితం యువతకు స్ఫూర్తి దాయకం అని బావి తరాలకు భగత్ సింగ్ స్ఫూర్తి ప్రదాత అని, నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలని, ఆయాన అశయాలను కొనసాగించాలని కోరారు.

ఎమ్మెల్సీల అత్మీయ అభినంద సభకు రాపూరు వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరిలో గురువా రం తిరుపతి జిల్లా వైసి పి అధ్యక్షులు వేంక టగిరి నియోజకవర్గ స మ న్వయ కర్త నేదురు మల్లి రాం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటగిరి పట్టణం లోని పద్మశాలీయుల కళ్యాణ్ మండపంలో జరిగిన స్థానిక సంస్థల ఎంఎల్‌సి గా మేరిగ మురళీధర్, ఉపాధ్యాయ ఎంఎల్‌సి గా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి నిర్వహించిన ఆత్మీయ అభినందన సభకు రాపూరు మండల నాయ కులు, మండల ప్రముఖులు వైసిపి సీనియర్ నాయ కులు పాప కన్ను బాబాయ్ అబ్బాయ్ లైన పాపకన్ను మధుసూధన్ రెడ్డి, పాపకన్ను దయా కర్ రెడ్డిల ప్రత్యక్ష పర్యవేక్షణలో మండ ల నాయకులు శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చెర్మన్ శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి నాయక త్వాన దాసరి రమణయ్య, డాక్టర్ మస్తా న్ బాబు, మాదమాల పిచ్చిరెడ్డి, దుగ్గిరెడ్డి నరసింహ రెడ్డి, పుట్టాం రెడ్డి కృష్ణారెడ్డి, దమ్మాయి రమణయ్య, కలపాటి మధురెడ్డి, బొద్దు మధు సూదన్ రెడ్డి, కేతు సుబ్బారెడ్డి, ఎల్లయ్య, రేవూరివరబాబు, రాపూరు యువత, నాయకులు కార్యకర్తలు సభలో పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతీ పూజ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట హైస్కూల్లో గురువారం ఘనంగా సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలను నిలబెట్టేందుకు తాను చేసిన కృషి కష్టం విద్యార్థుల ఫలితాల్లో కనిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాగా చదివి తొలిసారి పదవ తరగతి పరీక్షకు హాజరవుతున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు సుమారు 95 లక్షలతో మూడు ఎకరాల్లో నాడు నేడు నిధులు హై స్కూల్ నిర్మా ణానికి మంజూరయ్యాయని వచ్చే విద్యా సంవత్సరానికి హైస్కూల్ నిర్మాణం పూర్తయింది కు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా సరస్వతి పూజ కూడా చేసి బిడ్డలకు అన్ని విధాల కావలసిన ఏర్పాటు చేసి పరీక్షలకు పంపుతున్నాం అన్నారు. యం ఇ ఓ శేషాద్రి వాసు మాట్లాడుతూ కిరణ్ రెడ్డి లాంటి దాన గుణం వ్యక్తిని తాను ఎప్పుడు ఎక్కడ చూడలేదని ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకొని కిరణ్ రెడ్డి కు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి,హెచ్ఎం ప్రభాకర్, శ్రీకాంత్, శ్రీహరి, రామయ్య ,వెంకటేశ్వర శర్మ, విమల ,సుధా మాధవి ,ప్రమీల ,సుజన పాఠశాల ఉపాధ్యా యులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అనిల్ హ్యాట్రిక్ సాధించాలి

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: 2024 సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మరొకసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలని 54 డివిజన్ కార్పొరేటర్ సఫియా ముజీర్ అన్నారు. డివిజన్ పరిధిలోని జనార్దన్ రెడ్డి కాని సెంటర్లో గురువారం నెల్లూరు నగరం ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందు కేక్ కట్ చేసి అనిల్ అన్న నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో 53, 54 డివిజన్ల ఎన్నికల ఇన్చార్జి శంకర్ రెడ్డి, డివిజన్ ఇన్చార్జి ముజీర్, కోఆప్షన్ సభ్యులు జమీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపకారవేతనానికి ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -వలేటి వారి పాలెం: మండలంలోని చుం డి గ్రామంలో గల ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి విద్య అభ్యసిస్తున్న బోడా నవ్యశ్రీ, ప్రగడ రాకేష్, చెరువుపల్లి హుతిక సాయికోటి 2022-23 సంవత్సరానికి కేంద్రప్రభుత్వం నిర్వహించిన యన్. యం.యం. యస్ స్కాలర్ షిప్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ తెలిపారు. ఈ స్కాలర్ షిప్ లో భాగంగా ప్రతి విద్యార్థికి సంవత్స రానికి 120 వేలు చొప్పున 4సంవత్సరాలు అందు తుందని ఆయన తెలిపారు. జాతీయ ఉపకారవేతనానికి ఎంపికైన సందర్భం గా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ వేంకటేశ్వర్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభి నందించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ సంవ త్సరానికి 12వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఉప కారవేతనం ప్రభుత్వం అంది స్తుందన్నారు. ఇలాంటి విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులు తమ ప్రతిభను చాటి చెప్పాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బం ది, తల్లిదండ్రులు పా ల్గొన్నారు.

అపస్ అధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ

విశాలాంధ్ర - కావలి : శ్రీ శోభ కృతు నామ సంవత్సర ఉగాది సందర్భంగా అపస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు సమీపంలో బుధవారం ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. దాదాపు 700మందికి ఉగాది పచ్చడి ప్రసాదం పంపిణీ చేసి అందరికి మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అపస్ నాయకులు రాఘవర్ధన్, రవికుమార్, రత్నం, ప్రతాప్, వెంకటరెడ్డి, శ్రీను, బీమేశ్వరావు, పేరయ్య శ్రీనివాసులు, విజయ్, శివ, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ

-350 మంది విద్యార్థులకు చేయూత
-పాలిటెక్నిక్ చేయబోయే విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తా : కిరణ్ రెడ్డి

విశాలాంధ్ర-మనుబోలు: ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ పౌండర్ వైసీపీ నాయకుడు అక్కంపేట మాజీ సర్పంచ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన మనుబోలు బాలుర బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న మండలంలోని 350 మంది విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు కిట్లు పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన తండ్రి నారపరెడ్డి సీతారామరెడ్డి పేరుమీద ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు చేయూత నిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా గతంలో పాలిటెక్నిక్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మొట్టమొదటిసారి మండలంలో ని మనుబోలు బాలుర బాలికలు, బద్దెవోలు, కొమ్మలపూడి మడమనూరు వీరంపల్లి. అక్కంపేటకు చెందిన పదో తరగతి విద్యార్థులు 350 మందికి ప్యాడ్లు పెన్నులు, స్కేళ్లు, తదితర కిట్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి విద్యార్థులు బాగా పరీక్షలు రాసి మనుబోలు మండలానికి మంచి పేరు తీసుకొస్తే తన ఆశయం నెరవేరినట్లేనని కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జడ్పిటిసి చిట్టమూరు అనితమ్మ మాట్లాడుతూ కిరణ్ కుమార్ రెడ్డి ప్రతి ఎండాకాలం మంచినీటి చలివేంద్ర పెడతాడని అనేకసేవా కార్యక్రమాలు చేస్తున్నాడని ఆయనను ప్రత్యేకంగా వేదిక పైన అభినందించారు. ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అక్కంపేట సర్పంచిగా పనిచేసి ప్రస్తుతం తన తల్లి జాంబతమ్మ ను సర్పంచ్ గా చేసి అక్కంపేటకు మంచి పేరు తీసుకొస్తున్న కిరణ్ కుమార్ రెడ్డిని అభినందించారు. ఆత్మకూరు మండలం కరటంపాడు మనుబోలు మండలాలు పేరు గడించా యని ఎంఈఓ శేషాద్రి వాసు ప్రశంసిం చారు. మండలం లోని అక్కం పేట గ్రామంలోని ఎన్ఎస్ఆర్ ఫౌండర్ మాజీ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి వల్ల ఆ గ్రామంలో స్కూల్ స్థాయికి ఎదిగి హై స్కూల్ ను తీర్చిదించిన ఘనత కిరణ్ కుమార్ రెడ్డి నని కొనియాడారు. ఈ వేదిక పైన మనుబోలు బాలుర బాలికల పదో తరగతి విద్యార్థులకు అతిథులు కిట్స్ పంపిణీ చేశారు. విద్యా కమిటీ చైర్మన్ సునీత, వైసీపీ నేత చిట్టమూరు అజయ్ కుమార్ రెడ్డి, కమిటీ సభ్యులు అనమాల ప్రభాకర్ రెడ్డి, బాలుర హై స్కూల్ హెచ్ఎం డేవిడ్, పీఎస్ టీచర్ మాముడూరు రాధయ్య, బాలికల హై స్కూల్ ఇన్చార్జ్ హసీనా , ఉపాధ్యాయులు కే మురళీధర్ రెడ్డి, కే రమణ రెడ్డి, ఎస్‌కె షావలి వెంకటసుబ్బయ్య, మురళీకృష్ణ, వై.శ్యామల, పీడీ ప్రమీలరాణి పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు లోని మద్దుల మడుగు సెంటర్ బ్రిడ్జి సమీపంలో వెలసిన మహా విష్ణువు, అయ్యప్ప స్వాముల ఆలయంలో శ్రీశోభ కృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది పర్వదినాన బుధవారం మహావిష్ణువు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు వేద మంత్రాలతో ఆలయ ప్రధాన అర్చకులైన హర్ష వర్ధన్ శర్మ అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో భజన బృందాలచే భజన నిర్వహిం చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఉదయం, సాయంత్రం తీర్థ ప్రసాదాలు అందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

పెనుశిల లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు, గరుడసేవ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శ్రీ శోభకృ త్ నామ తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా బుధవారం ఉదయం 4 గంటలకు అభిషేకం, 5 గంటల పూలంగి సేవ, 8.30 లకు బంగారుగరుడ సేవ నిర్వ హించారు. ఉదయం 10.30 లకు పంచాంగ శ్రవణం 11 గంటలకు శ్రీవారి కళ్యాణం, సాయంత్రం 6గంటలకు గొనుపల్లిలో ఉగాది ఆస్థానం, ఉత్సవం ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితుల మంత్రో చ్ఛారణలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది పురస్కారాల సందర్భంగా ఇద్దరు అర్చకులు జి. శశి కుమార్, ఏ. అమరేంద్ర బాబు, ఒక వేద పండితుడు సాయి ప్రసాద్‌కు రూ.10,116 సంభావన, శాలువ, పంచె, కండువా, ఒక బుట్టలో పండ్లను ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వహణాధికారి జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు.

రంజాన్ పవిత్ర మాసం ప్రారంభం.. ముస్లింల దీక్షలు

విశాలాంధ్ర-రాపూరు:ముస్లింల కు ముఖ్యమైన పెద్ద పండుగ రంజాన్ మాసం మొద లైనప్పటి నుండి నెల రోజులు ముస్లింలందరు (పిల్లలు, పెద్దలు అందరు పవిత్రతను పాటిస్తూ నెల రోజుల పాటు రోజు ఉపవాసం పొద్దులు (ఏమితిన కుండా, నీరు కూడా తీసుకోకుండా) రాత్రి ఒక్క పూట మాత్రం ఆహారం తీసుకుంటూ ప్రార్థనలో వుంటారు. గురువారం నుండి రంజాన్ పవిత్ర మాసం మొదలయినందున గ్రామ పంచాయతీ, మండల అధికారులు పందులపై ప్రత్యేక దృష్టి చూపాలని ఇళ్ల దగ్గర మసీదుల వద్ద ఇబ్బంది కరంగా మారుతున్న పందులను వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు పట్టి వేసి ఊరి బయట వదిలేయాలని మండల , పట్టణ ముస్లిం మైనార్టీ సోదరులు, గ్రామ ప్రజలు కోరారు. అధికారులు ప్రత్యేక దృష్టి సాధించి, పవిత్రమైన రంజాన్ మాసంలో పిల్లలు,పెద్దలు మసీదులకు ప్రార్ధనలకు పోతుంటారని, వారికి పందులు వల్ల, కుక్కల వల్ల ఇబ్బంది గలగకుండా చర్యలు చేపట్టాలని రాపూరు ముస్లీం పెద్దలు కోరారు. గ్రామంలో పిచ్చి కుక్కలతో పాటు సుమారు 100 కుక్కలు గజ్జికుక్కలు కూడా ప్రమాదకరమైన విధంగా ఇళ్లల్లోకి చిన్న పిల్లల మీద దాడి చేస్తున్నాయని వెంటనే ఆ కుక్కలను, పందులను తరిమి వేయాలని కోరుతున్నారు.

ఉగాది సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని బిట్ 3 సచివాలయ పరిధిలోని మద్దుల మడుగు సెంటర్ సమీపంలోని రాధా సమేత గోపాలకృష్ణ మంది రం లో శోభకృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది సందర్భంగా ఆ ఆలయ ధర్మకర్తలు, కార్యనిర్వా హకులు, శ్రీకిరెడ్డి రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీకిరెడ్డి శశిధ ర్ రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు హరిస్వామి వేద మంత్రాలతో స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మ కర్త శ్రీకి రెడ్డి మాట్లాడుతు తెలుగు నూతన సంవత్సరం మొదలు ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో, ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సమేతంగా బాగుండాలని, దేవుని ఆశీస్సులు అందరికి వుండాలని ఆయన ఆకాంక్షించారు. శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డితో పాటు కాకులూరు సూర్య నారాయణ రెడ్డి, గుంజి కిష్టయ్య, అబ్దుల్లా పలువురు సహచరులు ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండలంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. మనుబోలులోని గంగమ్మ, దేవాలయం ,మనుబోలమ్మ దేవాలయం నాగ రపమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉగాదిని పురస్కరిం చుకుని స్వామికి ప్రత్యేక అలంకరణ చేశారు. వేకువ జాము నుంచే దేవాలయాల వద్ద భక్తులు కిట కిటలాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించి, తమ భక్తిని చాటుకున్నారు. మధ్యాహ్నం గంగమ్మ దేవాలయంలో దుగ్గన వెంకట కృష్ణ య్య ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలం కరిం చారు. మండలంలోని బద్దివోలు, మడమనూరు వీరంపల్లి ,గురువింద పూడి, కాగితా లపూరు, కొమ్మలపూడి, చెరుకుమూడి ,ముద్దు మూడీ తదితర గ్రామాల్లో ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు పంచి పెట్టారు.

ఆర్ఎస్ఆర్ లో మెగా ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర- నెల్లూరు: బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బ రామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆల్స్టాం (ఆల్‌స్టం) మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేష న్ సౌజన్యంతో ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 715 మంది హాజరు అయినట్లు తెలిపారు. ఈ ఎంపికులకు 28 సాఫ్ట్వేర్, నాన్ సాఫ్ట్వేర్ కంపెనీలు హాజరై దాదాపు 427 పైగా విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు టెక్ మహేంద్ర, ఏసిసిఇఎస్‌టియుఆర్ఇ, హావెల్స్, బ్లూ స్టార్, పానాసోనిక్ వంటి దిగ్గజ కంపెనీలు హాజరై ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆఫర్ లెటర్లను ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు కావలి ఎమ్మెల్యే, కళాశాల చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకే కాకుండా జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగులుగా ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించుట ఆర్ఎస్ఆర్ విద్యాసంస్థల లక్ష్యంగా పెట్టుకున్నామని సభా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి, ఆల్‌స్టం సంస్థ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు కళాశాల ఏవో ఆర్ వి రమణారెడ్డి, ప్లేస్మెంట్ అధికారులు ఏ మహేష్ రెడ్డి, బి శ్రీకాంత్ పాల్గొని కార్యక్రమంను విజయవంతం చేశారు.

అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్: సీడీపీవో



విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజె క్టు పరిధిలోని 167 అంగన్వాడి కేంద్రాల్లో ఈ నెల 20వ తేదినుండి ఏప్రిల్ 3తేది వరకు జరు గుతున్న పోష ణ పక్వాడ్ కార్యాక్రమములో గురువా రం రాపూరు మేజర్ పంచాయతీ లోని సైదాదుపల్లి గ్రామంలో తల్లులకు పోషణ పక్వాడ్ కార్యక్రమంపై రాపూరు ప్రాజెక్టు సిడిపిఓ జి.సునంద, అసిస్టెంట్ సిడిపిఓ కె.ఉమామ హేశ్వరి ల ప్రత్యక్ష పర్యవేక్షణ లో మీల్లెట్స్ పై అవగాహన క ల్పించారు. ఈ సంద ర్భం గా సిడిపిఓ మాట్లా డుతూ తల్లులకు చిరుధాన్యా లలో పౌష్టికాహారం ఏ విధం గా తయారు చేసి పెట్టాలని, బాల మృతం 7వ నెల బిడ్డ నుండి 3 సంవత్సరాల పిల్లల వరకు ఎలా పెట్టాలనే విషయాలపై అవ గాహన కల్పించారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓతో పాటు అసిస్టెంట్ సిడిపిఓ కె.ఉమామహేశ్వరి, సూపర్ వైజర్ ఏ. ధనమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మాధవి, విజయ, రమ, సుజాత, అయాలు, తల్లులు పాల్గొన్నారు.

పత్రికా రంగాన్ని అస్తిత్వాన్ని స్వేచ్ఛను కాపాడాలి: ఏపీయూడబ్ల్యూజే

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: పత్రికా స్వేచ్ఛను కాపాడాలని పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని కోరుతూ పాత్రికేయుల వృత్తి వేతన భద్రతలను, హక్కులను పరిరక్షించాలని పాత్రికేయులపై జరుగుతున్న దాడులను నిరోధించేందుకు దేశ వ్యాప్తంగా ఐజేయు ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 23 సేవ్జర్నలిజండే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఏపీయూడబ్ల్యూజే నెల్లూరు జిల్లా నాయకులు జయప్రకాష్ వెంకటేశ్వర్లు, దయాశంకర్ నాయకత్వంలో కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ అయి ఉండి ఎన్నో రచనలు చేసి స్వతంత్ర కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ ఆయన అనుచరులు రాజ్ గురు సుఖ దేవ్‌లా బలిదానం జరిగిన మార్చి 23న వారి పోరాట స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ప్రజాస్వామ్య మనుగడకు జర్నలిజాన్ని పాత్రికేయులను పరిరక్షించు కోవలసిన అవసరం ఉందని ఏపీయూడబ్ల్యూజే నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ ద్వారా కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి కి కలెక్టర్ ద్వారా, నెల్లూరు జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. వివిధ మాఫియా చేతుల్లో ఎందరో జర్నలిస్టు మిత్రులు మరణించారని, కోవిడ్ వల్ల దేశ వ్యాప్తంగా 700 మంది జర్నలిస్టులు మృత్యువాత పడితే కేంద్ర ప్రభుత్వం, కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందన్నారు. చట్టసభలు నాయకులు జర్నలిస్టుల హక్కుల పరిరక్షించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరం అన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు వారిపై జరిగే దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రిటైర్ అయిన జర్నలిస్టు లకు పెన్షన్ విధానం కల్పించాలని, ఆరోగ్య భద్రత, జర్నలిస్టులకు కల్పించడంతో వారి కుటుంబ సభ్యులకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసు కోవాలని కోరుతున్నామన్నారు. సమాజం కోసం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని కోరుతు న్నామన్నారు. మన సమస్యలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నెల్లూరు ప్రెస్ క్లబ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ఊరేగింపు జరిపి ఏవో షఫీకి విజ్ఞాపనపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సామ్నా అధ్యక్ష కార్యదర్శులు సర్వేపల్లి రామ్మూర్తి గద్దం హనూక్, సుబ్బారావు, అక్మల్, ప్రభాకర్, సుభానీ, ఫయాజ్, గౌస్ సామ్నా ఉపాధ్యక్షుడు విజయ, సభ్యుడు గోపీనాథ్, సుధాకర్ పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తృణ ధాన్యాలు వాడకంపై అవగాహన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లాలో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఆధ్వర్యంలో తృణ ధాన్యాల పై విస్తృత ప్రచారం చేయడంతో పాటు అవగాహన, కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె. సౌజన్య తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన నెల్లూరు లోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వారి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ పోషన్ పక్వాడ పక్షోత్సవాలు ఈనెల 20 వ తేదీ నుంచి ప్రారంభ మయ్యాయని వచ్చేనెల3 వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు ఒక్కొక్క అంశం ద్వారా అవగాహన కల్పించడమే లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. మంగళవారం రేడియో స్థానిక టెలివిజన్ చానల్ ద్వారా చర్చ కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. ఇందులో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించడం, పోషకాహార నిపుణులు, హోమ్ సైన్స్ కళాశాల అధ్యాపకులను వారి రోజువారి ఆహారంలో తృణ ధాన్యాలను చేర్చడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి తమ వంతు కృషి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 14 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, చిన్నారులకు ఈ తృణ ధాన్యాలు రోజువారి ఆహారంలో ఎలా తీసుకోవాలో ఆయా ప్రాజెక్ట్ పరిధిలోని సిడిపిఓలు, అంగన్వాడి సూపర్వైజర్లు ,కార్యకర్తలు విశేషంగా కృషి చేసి అవగాహన కల్పించామన్నారు. భారతదేశంలో జీవ ఆందోళనలో భాగంగా ఈ తృణధాన్యాలు వాడకం పై విస్తృతంగా ప్రతి గ్రామ స్థాయి నుంచి అవగాహన కల్పిస్తామన్నారు. ఇలాంటి ఆహారం తీసుకోవడం వల్ల పోషకాలు ,సూక్ష్మ పోషకాలు, కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, సమృద్ధిగా లభించి ఆరోగ్యవంతమైన సమాజం నెల కొల్పడమే పోషణ్ పక్వాడ ప్రధాన ఉద్దేశం అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో సి.డి.పి.ఓ బి,అనురాధ కోవూరు సిడిపిఓ 2, టి.అరుణ ఐ.సి.పి. ఎస్.పి.ఓ. ఎస్.సమత పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో మరో పౌష్టిక ఆహారం రాగిజావను చేర్చింది. ఈ కార్యక్రమాన్ని మండల మండల విద్యా శాఖ అధికారి షేక్ మస్తాన్ వలి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో మాట్లాడుతూ రాగి జావా పరిపూర్ణమైన పౌష్టిక ఆహారమని అన్నారు. రాగిజావలో విటమిన్ ఐరన్ మినరల్స్ సమృద్ధిగా దొరుకు తాయన్నారు. ఇటీవల విద్యార్థులకు జ్ఞాపకశక్తి పెరగడం తోపాటు కండబలం, బుద్ధి బలం కలిగి ఉంటారన్నారు. మండల పరిధిలోని దాసరపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో రాగిజావ గ్రామ సర్పంచ్ సయ్యద్ గౌతమ్ చేసిన మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సయ్యద్ సుభాని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షేక్ గాజుల ఫారుక్ అలీ సయ్యద్ ఖలీల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రామ్మోహన్ షేక్ అసియా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకీ న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- జలదంకి: అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతన్నలకు న్యాయం చేస్తామని, ప్రభుత్వ సాయం అందిస్తామని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని చిన్న క్రాక ,అన్నవరం గ్రామాలలో దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను అసెంబ్లీ సమావేశాలలో ఉండగా నాయకులు వర్షం కురిసిన ,పంటలు దెబ్బతిన్న విషయాన్ని తనకు తెలియజేశారన్నారు. సోమవారం ఉదయగిరికి వచ్చానని రైతన్నలను కలుసుకోవడానికి తాను అన్నవరం గ్రామానికి వచ్చానన్నారు. అకాల వర్షానికి వడ్లన్ని పొలాల్లోనే రాలిపోయాయని, వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో శీనానాయక్ మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతన్నల జాబితా సిద్ధం చేసి కలెక్టర్ వారికి నివేదిక అందజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో శ్రీధర్ బాబు, అధికారిని శైలజ, వైసీపీ జిల్లా నాయకులు పాలవల్లి మలకొండారెడ్డి, ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, కేసవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు, గుర్రం జగ్గయ్య నాయుడు, సర్పంచ్ గుమ్మిడి రమేష్ రైతులు పాల్గొన్నారు.

ప్రయివేటు ఫైనాన్సింగ్ వినియోగంపై జాతీయ వర్క్ షాప్ లో నెల్లూరు కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్: డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ లు సంయుక్తంగా ఈనెల 22, 23 వ తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించిన జాతీయ వర్క్ షాప్ లో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పాల్గొన్నారు. రాష్ట్ర పట్టణా భివృద్ధి విభాగాలు, పట్టణ స్థానిక సంస్థలు పాల్గొన్న ఈ సదస్సులో 'ప్రయివేటు ఫైనాన్సింగ్' వినియోగంపై అవగాహన కల్పించారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో వివిధ కార్పొరేషన్ల కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ విభాగ అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు పాల్గొన్నారు.

రంజాన్ నెల ఉపవాస దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట:ముస్లింలకు పవిత్రమైన రంజాన్ నెల నెలపొడుపు కనిపించడంతో ఉపవాస దీక్షలు శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభించారు. ఏఎస్పేట మండల కేంద్రంలో వెలసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గా మసీదు వద్ద ముస్లిం ప్రతి ఏడాది పెద్ద ఎత్తున ఉపవాస దీక్షలు చేస్తారు. ఇఫ్తార్ ,సహార్ సమయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. నెల రోజులపాటు రంజాన్ నెలలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు కొనసాగించి అనంతరం పండుగ చేసుకోవడం ఆనవాయితీ.

అంకమ్మ దేవస్థానం పునర్నిర్మాణంకు విరాళం

విశాలాంధ్ర-కందుకూరు: శాసనసభ సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి , ఆలయ కమిటీ, భక్తులు తలపెట్టిన ఈ కార్యక్రమంకు కందుకూరు వాస్తవ్యులు ఉప్పుటూరు శ్రీనివాసరావు ధర్మపత్ని లక్ష్మి కుమార్తెలు ప్రణతి దేవసేన భారతి , తేజస్విని భారతి, చంద్రలేఖ భారతి కలసి అమ్మవారికి తన మొక్కుబడి పునర్నిర్మాణం కోసం రూ.5,116 మరియు అమ్మవారి పాదాల చెంత బంగారు యంత్రం కోసం రూ.5,816 ఆలయ కమిటీ మెంబర్ యెనిమిరెడ్డి వెంకటరెడ్డి కి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పాల్గొన్నారు.

విద్యుత్ డిమాండు పరిష్కారానికి తీసుకున్న చర్యలేమిటి?

- రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్‌రావు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాజ్యసభలో బీద మస్తాన్ రావు కేంద్ర విద్యుత్ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రిని ప్రశ్నిస్తూ '2022లో 203 రోజుల వేడి తరంగాల రికార్డు దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరంలో పెరిగిన విద్యుత్ డిమాండ్ పరిష్కారానికి ఏవైనా చర్యలు తీసుకున్నారా? అలా అయితే, దాని వివరాలు కాకపోతే దానికి గల కారణాలు.. వేసవిలో విద్యుత్తు అంతరాయాలు పునరావృతమయ్యే సమస్యను పరిష్కరిం చడానికి ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించాలని యోచిస్తోందా? అలా అయితే, దాని వివరాలు కాకపోతే, దానికి కారణాలు ఏమిటి? అని కేంద్ర విద్యుత్పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్ కే సింగ్ ను ప్రశ్నించారు. స్పందించిన ఆర్ కె సింగ్ సమాధానమిస్తూ భారతీయ విద్యుత్ వ్యవస్థ ఇప్పటికే జూన్, 2022లో రికార్డు స్థాయిలో 211.6 జి డబ్ల్యు విద్యుత్ డిమాండ్‌ను అందు కుందని, ప్రస్తుత సంవత్సరం 2023లో వేసవిలో విద్యుత్ డిమాండ్ దాదాపు 229 జిడబ్ల్యుగా ఉం టుందని అంచనా వేశామని చెప్పారు. పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి పలు చర్యలు తీసుకున్నామన్నారు. ఉత్పాదక సామర్థ్యం లభ్యతను నిర్ధారించడానికి చర్యలు తీసుకున్నామని విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు అధిక డిమాండ్ ఉన్న కాలానికి ముందే తమ ప్లాంట్ల నిర్వహణ , రిపేరు పనులను పూర్తి చేయాలని, అధిక డిమాండ్ కాలంలో (ఏప్రిల్, మే, 2023) ప్రణాళికా బద్ధమైన నిర్వహణ చేయటం, బొగ్గు రైల్వే మంత్రిత్వ శాఖలతో క్రమం తప్పకుండా పర్యవేక్షణ సమన్వయం చేసుకుం టూ సాధ్యమైనంత వరకు బొగ్గు ఉత్పత్తి పంపిణీ సమర్థవంతంగా నిర్వహించటం, అన్ని విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు బొగ్గును బ్లెండింగ్ ప్రయోజనాల కోసం సకాలంలో దిగుమతి చేసుకొని ప్లాంట్‌లో బొగ్గు నిల్వ వుంచుట. దేశీయ బొగ్గు కంపెనీల నుండి సరఫరాకు అదనంగా బొగ్గు ఉత్పత్తిని పెంచాలని అన్ని క్యాప్టివ్ బొగ్గు బ్లాకులను కోరటం, అధిక విద్యుత్ డిమాండ్ నెలల్లో గ్యాస్ ఆధారిత స్టేషన్లను నడిపేందుకు గ్యాస్ పొందటం కోసం అదనపు ఏర్పాటు జీఏఐఎల్ నుండి ప్రణాళిక చేయుట. అధిక డిమాండ్ ఉన్న కాలంలో దిగుమతి చేసు కున్న బొగ్గు ఆధారితప్లాంట్లలో బొగ్గును నిల్వ చేయడానికి ఉత్పత్తి చేయడానికి చట్టబద్ధమైన ఆదేశాలు జారీ చేయబడ్డాయిని విద్యుత్ పునరుత్పాదక ఇంధన శాఖమంత్రి తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ టీ షర్టుల పంపిణీ

విశాలాంధ్ర- నెల్లూరు: జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నెల్లూ రు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి 25 వరకు జరిగే జర్న లిస్టు ఇంటర్ డిస్టిక్ క్రికెట్ టోర్నమెం ట్ కు సంబంధించి టీ షర్టులను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సిహెచ్ విజయరావు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యా లయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నందకిషోర్, స్టేట్ జాయింట్ సెక్రటరీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ జర్నలిస్టులు క్రీడాలను ప్రోత్సహించే క్రీడలు ఈ విధంగా క్రీడలను నిర్వహించడం చాలా సంతోషమని క్రీడల్లో ప్రతి ఒక్క క్రీడా కారుడికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

సబ్సిడీ పై గడ్డి జొన్నలు పంపిణీ: ఏడీ

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: గడ్డిజొన్నలు75 శాతం సబ్సిడీతో రైతు లకు ఇచ్చేందుకు అన్ని రైతుభరోసా కేంద్రాలలో అందు బాటులో ఉన్నా యని పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కె.వి. బ్రహ్మా య్య ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నెల్లూరు జిల్లాలోని వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల పరిధిలోని పశు వైద్య కేంద్రాలకు సీహెచ్ ఎస్-24ఎంఎఫ్ మల్టీకట్ వెరైటీ గడ్డిజొన్నలు నెల్లూరు జిల్లా వారు సరఫరా చేసి ఉన్నారన్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు తీసుకొని వచ్చి అవసరమైన గడ్డిజొన్నలు తీసుకొనవచ్చని తెలి పారు. లింగ సముద్రం, వలేటివారిపాలెం రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు కె.వి బ్రహ్మయ్య పేర్కొన్నారు.

35 మంది విద్యార్థులు గైర్హాజర్

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక ఆలుతూరి రామిరెడ్డి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష లకు 35 మంది విద్యార్థులు గై ర్హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఎం మురళి తెలిపారు. గణితం బాటని సివిక్స్ పరీక్షలు విద్యార్థులకు నిర్వ హించగా 374 మంది విద్యార్థులకు 339 మంది విద్యార్థులు హాజరై నట్లు ఆయన తెలిపారు. స్క్వాడ్ సభ్యులు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. సిట్టింగ్ స్క్వాడ్ సుదర్శన్, ఫ్లేయింగ్ స్క్వాడ్ మోహన్ రావు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడ్డ యువతని కాపాడిన ఎస్ఐ



విశాలాంధ్ర- కొండాపురం: మండ లం లోని మరిగుంట గ్రామా నికి చెందిన ఓ యువతి మంగళవారం మధ్యాహ్నం ఆత్మ హత్య కు పాల్పడ్డ యువతని స్థానిక ఎస్ఐ సిబ్బందితో కలిసి వెళ్లి కాపాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాజావాలి కథనం మేరకు యువతి తల్లిదండ్రులపై అలిగి ఆత్మహత్య చేసుకునేందుకు రాళ్లపా డు ప్రాజెక్టు వద్దకు వెళ్లగా దీన్ని గమనించిన కొందరు స్టేషన్‌కు సమాచారం ఇవ్వటంతో సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని ఆ యువతని కాపాడి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగిం చామని ఎస్. ఐ తెలిపారు.

పర్వత అధిరోహకుడు మల్లి మస్తాన్ బాబు విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రముఖ పర్వత అధిరోహకుడు మల్లి మస్తాన్ బాబు 8 వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా సంగం మండలం వెంగారెడ్డి పాళెం గ్రామంలో కాంస్య విగ్రహాన్ని తల్లి సుబ్బమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దొరసానమ్మ, మ్యాంగో ట్రీ సంస్థ నిర్వాహకులు రామ్మోహన్ ,దా రచపాళెం రఘు, అరవ రాయప్ప,వెంకట రమణ మొదలగు వారు పాల్గొన్నారు,వారి బంధు మిత్రులతో ప్రాంగణమంతా నిండిపోయింది. నేటి యువతరం మంచ ఆశ యాలతో ముందుకు మునుముందుకు సాగాలి అని భగత్ సింగ్, మల్లి మస్తాన్ బాబు ల్లాంటి యువకులను ఆదర్శంగా తీసుకోవాలని మల్లి దొరసానమ్మ పిలుపు నిచ్చారు. రాచపాళెం రఘు మాట్లాడుతూ భగత్ సింగ్,సుఖ దేవ్,రాజ్ గురు ల్లాంటి యువకులది కూడా ఈ రోజే వర్ధంతి అని గుర్తు చేశారు.అన్నదానంతో సభ ముగిసింది.

ఉగాది సందర్భంగా భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

విశాలాంధ్ర- కలు వాయి: తెలు గు సంవత్సరాది ఉగాది పర్వదిన సందర్భంగా కలు వాయ హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యం లో కలువా యలోని శ్రీ శివసాయి కళాశాల ప్రాంగణంలో మండల స్థాయిలో విద్యార్థినీ, విద్యార్థులకు భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాల కృష్ణ య్య, సమితి సభ్యులు రామ చంద్రయ్య, ప్రసన్నకుమార్, శ్రీనివాసు లు, జీవీరమణయ్య, శివ కుమార్, మల్లికార్జున, విజయ భాస్కర్‌రెడ్డి, ప్రసాదు, శ్యామలమ్మ, రాధా రాణి, నెల్లూరు నుండి సంస్కృత పండితులు నరసింహారావు, ఉపాధ్యా యులు, విద్యార్థులు, తల్లిదండ్రు లు పా ల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-మనుబోలు: కేంద్ర ప్రభుత్వం ఆదేశంతో జిల్లా శిశు సంక్షేమ శాఖ పీడీ ఆదేశాల మేరకు వెంకటాచలం ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి సూచనలతో మనుబోలు మండలం వీరంపల్లి అంగన్వాడి కేంద్రం వద్ద మడమనూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదినారాయణమ్మ పోషణ్ పక్వడ్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల పరిధిలో ప్రతి అంగ న్ వాడీ సెంటరులో పోషణ్ ప క్వాడ్ కార్యక్రమం ఈనెల 20- 03- నుండి 03-04తేది వర కు నిర్వహిస్తామని అందులో భాగంగా వీరంపల్లి అంగన్వాడి కేంద్రాలంలో అంగన్వాడి సూపర్ వైజర్ ఆదినారాయణమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధా న్యాలు గురించి వాటి పోషక విలువలు గురించి వివరించామన్నారు. చిరుధాన్యాలతో తయారుచేసిన వివిధ వంటలు గురించి వివరించి,పోషక విలువలు మెండుగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. వీరంపల్లి అంగన్వాడి సెంటర్లో తల్లులకు, కిషోరి బాలి కలకు సమావేశం జరిపి వీరికి గర్భవతులు,బాలింతలు మరియు 6 నెల నుండి 6 సంవత్సరాల పిల్లలకు తీసు కోవలసిన ఆహారం గురించి, అంగన్వాడి కేంద్రాల్లో అందుబా టులో ఉండే వైయస్సా ర్ కిట్స్, బాలామృతం, గుడ్లు, పాలు ఎలా తీసుకోవాలి? తీసుకొ ను ట వలన తల్లి,బిడ్డ ఎదుగుదల గురించి వివరించారు,ప్రతి అం గ న్వాడి కేంద్రాలలో జరిగే కార్య క్రమాల గురించి ప్రతి టీచర్ గృహ సందర్శన కార్యక్రమం గురించి తెలియజేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జ్యోతి ,శ్రీదేవి, మాధవి, లక్ష్మి ,మహిళా పోలీస్ అర్సియా, సిహెచ్ఓ నవీన్ కుమార్ ,హై స్కూల్ సైన్స్ టీచర్ గణేష్ బాబు, బాలికలు,గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

- మామూళ్ల మత్తులో అధికారులు
- ప్రశ్నించిన వారిపై మట్టి మాఫియా దాడులు

విశాలాంధ్ర- ఉదయగిరి: మండల పరిధిలోని నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలోని చెరువులతో పాటు రెవెన్యూ అటవీ శాఖ ఆధీనంలో ఉన్న భూముల నుంచి పగలు రాత్రి తేడా లేకుండా యథేచ్ఛగా మట్టి ఇసుక రవాణా చేస్తున్న ఆయా శాఖల అధికా రులు మామూళ్ల మత్తులో అక్రమార్కులకు అండగా నిలుస్తు న్నారని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు . అక్రమంగా మట్టి ఇసుకను తరలించే దళారులను ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తున్నారు. రోజు వందల కొద్ది ట్రాక్టర్లు మట్టి ఇసుక అధికారుల కళ్ళ ముందు రవాణా జరు గుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఒక ట్రాక్టర్ మట్టి 5 వందల రూపాయల నుంచి 7 వందల రూపాయలకు అమ్ముతున్నారు. అదేవిధంగా ట్రాక్టర్ ఇసుక 3వేల రూపాయల నుంచ 4 వేల రూపాయల అమ్మి దళాలు సొమ్ము చేసుకుంటున్నారు. రోజు ఇసుక మట్టి అక్రమ రవాణా రూపంలో లక్షలాది రూపాయలు వ్యాపారం జరుగుతోంది. దీనికి కారణంగా ప్రభుత్వానికి రుసుము రూపంలో రావలసిన వేలాది రూపాయలు అధికారుల జేబులోకి వెళుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ రవాణా చేస్తున్న దళారులపై అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బైకు ఢీకొని వృద్ధుడుకి గాయాలు

విశాలాంధ్ర-మనుబోలు: బైకు ఢీకొనడంతో ఓ వృద్ధుడుకు తీవ్ర గాయలైన సంఘటన మండల కేంద్రమైన మనుబోలు నందలి హైస్కూల్ సమీపంలో చోటు చేసుకుంది. స్థానిక మనుబోలమ్మ దేవాలయం వద్ద నివాసం ఉంటున్న కావాడి అప్పల స్వామి బుట్టలు అల్లుకుని జీవిస్తున్నాడు. తాను అల్లుకున్న బుట్టను అమ్ముకునేందుకు నడిచి వెళ్తున్న సమయంలో కోదండ రామాపురం అరుంధతీయ కాలనీకి చెందిన కంటేపల్లి శ్రీనివాసులు వేగంగా బైక్‌లో వస్తుండగా అప్పల స్వామిని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అప్పల స్వామి కాలు విరగగా శ్రీనివాసులుకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన ఇద్దరిని 108 అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మనుబోలు ఎస్.ఐ ముత్యాల రావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాగి జావతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర- నెల్లూరు: రాగి జావతో సంపూర్ణ ఆరోగ్యమని ఎంపీడీవో డి.వి. నరసింహా రావు, ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని బెజవాడ బుజ్జమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో 60 శాతానికి పైగా విద్యార్థులు పౌష్టికాహార లోపం, రక్తహీనత, క్యాల్షియం లోపంతో బాధపడుతున్నారన్నారు. ఈ లోపాలను అధిగమించి విద్యార్థులు చక్కగా చదువుకో వడానికి ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో రాగిజావ, బెల్లం బాగం చేసిందని తెలిపారు. రాగిజావ లో విటమిన్స్, ఖని జలవణాలు, క్యాల్షియం, మెగ్నీషియం తదిత ర అన్ని రకాల పోషకాలు ఉంటాయని పేర్కొన్నారు. వారానికి మూడు రోజులపా టు రాగిజావను పంపిణీ చేస్తారని, పిల్లలందరు రాగిజావ తాగే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు. చిరుధాన్యాల ప్రాధాన్యతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా గుర్తించిన విషయాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకో వాలన్నారు. ఎదుగుతున్న, ఆడుకుంటున్న పిల్లలకు రాగి జావ మంచి పౌష్టికా హారమని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఎం. సుజాత, జిల్లా రిసోర్స్ గ్రూపు సభ్యులు గండికోట సుధీర్ కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ మేకల లక్ష్మి, సభ్యులు పి.లక్ష్మీ ఉమ, బి.విజయలక్ష్మి, సిఆర్పీలు ఎస్. మల్లీశ్వరి రెడ్డి కే.శీనయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కాకర్ల ఆర్థిక సాయం

విశాలాంధ్ర- ఉదయగిరి: దుత్తలూరు మండల పరిధిలోని తెడ్డుపాడు ఎస్సీ కాలనీలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ గురువారం పర్య టించారు. ఈ సందర్భంగా వివిధ వ్యాధు లతో బాధ పడుతున్న వారి స్వగృహాలకు వెళ్లి స్వయంగా కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. ఆర్థిక సాయం అందజేశారు. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న తాళ్లూరి అశ్విన్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. పక్షవాతంతో బాధపడుతున్న నర్రవాడ ప్రసాద్ కు 20 వేలు ఆర్థిక సాయం చేసి అతని కుటుంబ బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అదే కాలనీకి చెందిన దివ్యాంగుడైన తాళ్లూరి ప్రనేష్ 10వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం గ్రామానికి చెందిన చెనికల మాల కొండయ్య కొద్దిరోజులుగా నోటి క్యాన్సర్ తో బాధపడుతున్నారని తెలిసి కాకర్ల ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ.25 వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, మచ్చ వెంకట రమణయ్య, గుర్రం కొండయ్య, చౌదరి కాకర్ల రామకృష్ణ , దారపునేని చెన్నకేశవులు, గోగినేని రామ్మూర్తి, కృష్ణయ్య, గడ్డిపూడి సుబ్బరాయుడు , గ్రామస్తులు, కాకర్ల అభిమానులు పాల్గొన్నారు.

ఉగాది సెంటర్లో పంచాంగ శ్రవణం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బాలాజీ నగర్ ఉగాది సెంటర్ వినాయకుడి గుడి వద్ద సింహ పురి ధార్మికసంస్థ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పంచాంగ పూజ, రుద్రాభి , షేకం, పంచాంగ శ్రవణం సంప్రదాయ బద్ధంగా జరిగాయి. పంచాంగ పూజను పల్లెకొండ సురేష్ శర్మ, వేద పండితులు అవధానం బాలసుబ్రహ్మణ్యం నిర్వహించగా పంచాంగ ఫలాన్ని మాచవోలు రమేష్శర్మ విపులీకరించారు.ఈ కార్యక్రమంలో 500 మందికి పంచాంగ ప్రదానం చేసి సభలో కాణిపాకం ప్రసాదాన్ని భక్తులకు అందచేశారు.

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: భగత్ సింగ్ 92 వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలో అపోలో సెంటర్లో భారీ రక్తదాన శిబిరం డివైఎఫ్ఐ, సిఐటీయు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక అపోలో సెంటర్ 17వ డివిజన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ మార్చి 23వ తేదీ భారతదేశ స్వతంత్రం కోసం ఉరితీశారని ప్రతి సంవత్సరం ఈ రోజు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తా మన్నారు. యువత భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుని ఆదర్శంగా తీసుకొని వాళ్ల బాటలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ , జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, 17వ డివిజన్ శాఖ కార్యదర్శి కట్ట సతీష్, అవన్నీ స్కూల్ అధినేత కృష్ణ చైతన్య, వైసీపీ 18వ డివిజన్ కార్పొరేటర్ అశోక్ నాయుడు, 15 డివిజన్ కార్యదర్శి అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి , మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మస్తాన్బి కంటేకోటేశ్వరరావు పాల్గొన్నారు.